# ఆర్థో విభాగానికి సాయం

**గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే:** సర్వజనాసుపత్రి అభివృద్ధికి దాతలు సాయం అందించాలని సూపరింటెండెంట్ ఎస్ఎస్వీ రమణ సూచించారు. ఆర్థోపెడిక్ విభాగానికి రూ.2 లక్షల విలువైన మన్మన్ పవర్ డ్రిల్‌ను మంగళవారం మోకీలు మార్పిడి శస్త్రచికిత్స నిపుణుడు శివయ్య అందజేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ ఈ పరికరం సాయంతో ఎముకలకు ప్లేట్లు, స్క్రూలు, రాడ్లు తేలికగా అమర్చవచ్చన్నారు. కార్యక్రమంలో ఆ విభాగం అధిపతి నారాయణరావు, ఆచార్య అనిల్, పలువురు వైద్యులు పాల్గొన్నారు.



పరికరంతో రమణ, శివయ్య, పక్కన అనిల్, నారాయణరావు తదితరులు